# నకిలీ మద్యం లేబుల్స్ తయారీ ముఠా గుట్టురట్టు

### ఇద్దరు అరెస్ట్.. తయారీ సామాగ్రి స్వాధీనం

**కుషాయిగూడ, ఆగస్టు 26, ప్రభాతవార్త :** నకిలీ మద్యం లేబుళ్లను తయారీ చేస్తున్న ముఠాను ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి నుంచి పలు రకాల సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌టిఎఫ్ ఎ టీం అంజిరెడ్డి తెలిపారు. ఎక్సైజ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. హుజూర్‌నగర్‌లో కల్తీ మద్యం తయారీ.. కల్తీ మద్యం స్వాధీనం అనంతరం అక్కడ లభించిన కొన్ని ఆధారాలు, లేబుల్స్‌ను పరిగణలోకి తీసుకొని ఎస్‌టిఎఫ్ ఎ టీం అంజిరెడ్డి బృందం లేబుల్స్ తయారీ కేంద్రంపై దృష్టి సారించారు. ఈ క్రమంలో మల్కాజిగిరి డివిజన్ కుషాయిగూడలో రహస్యంగా మద్యం లేబుల్స్‌ను తయారు చేస్తున్నారనే సమాచారం మేరకు శివసాయినగర్ కాలనీ ప్రాంతంలో గల ఫ్యాక్టరీ ప్రింటింగ్ ప్రెస్‌పై దాడులు నిర్వహించారు. ఈ ఫ్యాక్టరీలో నకిలీ లేబుళ్ల తయారీకి వాడే మల్టీ కలర్ మిషన్లతో పాటు అనేక రకాలైనటువంటి 15 రకాల సామాగ్రిని స్వాధీనం చేసుకోవడంతో పాటు తెలంగాణలో నకిలీ మద్యం అమ్మకానికి రాయల్ స్టాగ్ సంబంధించిన 8 ప్లేట్లు, ఏసీ బ్లాక్, ఏపీకి చెందిన బ్లాక్ ప్లేయర్స్‌ను కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కేసులో గడ్డమీద ప్రకాష్ కుషాయిగూడ, నివావత్ రాజేష్‌లను అరెస్ట్ చేసి, 189/2025 ఎక్సైజ్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కాగా స్థానిక కుషాయిగూడ పోలీసులకు ఎటువంటి సమాచారం లేకపోవడం గమనార్హం.


నిందుతులను అరెస్ట్ చేసిన దృశ్యం



# హైదరాబాద్ వార్త


ఖైరతాబాద్‌లో భక్తుల దర్శనానికి సిద్ధంగా ఉన్న శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి




కొద్ది గంటల్లో పూజలందుకోన్ను గణనాధుడు
మూషిక సమేతంగా దివి నుంచి భువికి పయనం
ఇటీవల వరదలు విలయతాండం
అన్నింటా అవినీతి రక్కసి పంజా
నిర్మాణాల్లో అవకతవకలు
రోజూ ఎక్కడో ఒక చోట దోపిడీలు, హత్యాచారాలు
భాగ్యనగరంలో అభాగ్యుల కష్టాలు ఏకరవు పెట్టిన మూషికుడు
భక్తుల మనసుల్లో ధైర్యం నింపుతానంటూ గణపయ్య భరోసా

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** వినాయక చవితి వేడుకలకు నగర వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాయి. మరోకొన్ని గంటల్లో పూజలందుకోవటానికి మహాగణపతి భాగ్యనగరం రానున్నారు. కొలిచిన వారికి కొంగుబంగారంగా నిలిచే ఏకదంతుడు గగనతలంలోంచి భువికి అడుగుపెడుతున్న వేళ.. వెలుగుల హారాలతో భక్తుల హృదయాలతో అలంకరించబడిన నగరం వైపు చూసి ఆనందంతో మురిసిపోతున్నాడు. అయితే ఆ సంతోషాన్ని ఒక్కసారిగా ఆవిరి చేస్తూ మూషికుడు ఆవేదనతో ఓ కేక వేశాడు. స్వామీ! నీవు భూలోకంలోకి అడుగు పెడుతున్న ఈ శుభ సమయంలో హైదరాబాద్ నగరం తట్టుకోలేని వేదనలతో కుదేలవుతోంది.. అని ఆరంభించాడు. నగరంలో ప్రజలు నానా బాధలు అనుభవిస్తున్నారు. ఇటీవల వరదలు విలయతాండవం చేసి రోడ్లు నదుల్లా మారిపోయాయి. నిరుపేదల ఇళ్లు నీటిలో కొట్టుకుపోయాయి. పాలనలో నిరక్ష్యం, నిర్మాణాల్లో అవకతవకలు, మనుషుల ప్రాణాలు కాపాడే కంటే డబ్బే ప్రధానమైంది స్వామీ!. మరోవైపు రోజూ మాయాజాలాలు.. నేరస్తులకు శిక్ష తగ్గి, నిరపరాధులు బాధపడుతున్నారు. అవినీతి అనే రక్కసి ప్రతి కార్యాలయం, ప్రతి ఒప్పందం, ప్రతి నిర్మాణంలో తన పంజా విసురుతోంది. ప్రజల కష్టార్జిత ధనం మట్టిలో కలిసిపోతోంది.

కూకట్‌పల్లిలో పదవ తరగతి చదువుతున్న 14 ఏళ్ల బాలుడు తన ఇంటి పక్కనే నివసిస్తున్న 10 ఏళ్ల బాలికను అతికిరాతకంగా కత్తితో పొడిచి హతమార్చాడు స్వామీ. బోడుప్పల్ పరిధి మేడిపల్లిలో ప్రేమించి పెళ్లి చేసుకున్న ఐదవ నెల గర్భవతి అయిన అతడి భార్యను హతమార్చి, శరీరాన్ని ముక్కలు ముక్కలుగా హ్యాక్సా బ్లేడ్‌తో కట్ చేసి, కవర్లలో చుట్టి ప్రతాపసింగారం వద్ద గల మూసీలో పడేశాడు. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మూడేళ్ల చిన్నారిపై తండ్రి లైంగిక దాడికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. రామంతాపూర్‌లో శ్రీకృష్ణాజన్మాష్టమి సందర్భంగా నిర్వహించిన రథయాత్రలో విద్యుత్ షాక్ తగిలి ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు మహా ప్రభో.. దేవుడిని నిత్యం ఆరాధించే పురోహితుడిని మాయమాటలతో బోల్తా కొట్టించిన సైబర్ నేరగాళ్లు అతడి ఖాతాలో ఉన్న రూ. 6 లక్షలను కాజేశారు తండ్రీ. అమీర్‌పేట్‌లో ఓ వృద్ధుడ(81)కి అమ్మాయి లాగా వలపు వల విసిరి(హనీట్రాప్)చేసి అతడి ఖాతాలో ఉన్న రూ. 29 లక్షలను మిగతా 3లో

# ఈ యేడాది అధరహో

### భారీ ధర పలికిన వినాయక విగ్రహాలు

### రూ. లక్ష నుంచి రెండు లక్షల వరకూ కొనుగోళ్లు

### గత ఏడాది కంటే గణనీయంగా పెంపు

### అపార్ట్ మెంట్లు, బహుళ అంతస్తుల్లో వెలసిన భారీ మండపాలు

### తెలుగు రాష్ట్రాలలో ధూల్‌పేట్ విగ్రహాలకు డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** నగరంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే వినాయకచవితి ఉత్సవాల యువత ఎంతో ఉత్సాహం చూపిస్తుంటారు. ప్రతియేడు లాగే ఈయేడు కూడా నిర్వహించాలని ఉత్సాహాన్ని చూపించారు. బొజ్జ గణపయ్య వేడుకల కోసం మండపాల అలంకరణ, విగ్రహాల కొనుగోళ్లు, పూజా సామగ్రి విక్రయాలతో సందడి నెలకొంది. అయితే వినాయక విగ్రహాల ధరలు ఆకాశాన్నంటడంతో నిర్వాహకుల ఉత్సాహం నీరుగారినట్లయింది. ఎంతో ఉత్సాహంగా భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి వేడుకలను ఘనంగా నిర్వహించాలని భావించిన నిర్వాహకుల ఉత్సాహం ఆవిరయింది. ఇందుకు వినాయకుల ధరలు విపరీంగా పెరిగిపోవడమే. గతేడాదితో పోల్సితే ధరలు దాదాపు రెట్టింపు అయ్యాయి. భారీ విగ్రహాల ధరలు పూర్తిగా ఆకాశాన్నంటాయి. గత సంవత్సరం ఏర్పాటు చేసిన విగ్రహం కంటే ఈ సంవత్సరం మరింత పెద్ద విగ్రహం పెట్టాని భావించిన వారికి నిరాశే మిగిలింది. కొన్ని విగ్రహాల ధరలు దాదాపు 30శాతం పెరిగితే మరికొన్ని విగ్రహాల ధరలు వందశాతం పెరిగాయి. ధూల్‌పేట్‌లో కూడా ధరలు విపరీతంగా పెరిగాయని నిర్వహకులు చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని వారే కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా ధూల్‌పెట్ విగ్రహాలను కొనుగోలు చేస్తుంటారు. ధూల్పేట వినాయక విగ్రహాలకు ఎంతో ఆదరణ ఉంది. దీంతో అనేక ప్రాంతాల నుంచి భక్తులు ఇక్కడకు వచ్చి నచ్చిన విగ్రహాలను కొ కొనుగోలు చేస్తున్నారు. 5 ఫీట్ల నుంచి 30 ఫీట్ల భారీ విగ్రహాల వరకు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. 20 నుంచి 30 అడుగుల వరకు ఉన్నవిగ్రహాలు, వాటి ఆకృతులు, డిజైన్లు, వినియోగించిన రంగులు, ఫైబర్, తదితరాల ఆధారంగా రూ. లక్ష నుంచి రూ.1.5 లక్షల వరకు ధరలు ఉన్నాయి. కొన్ని విగ్రహాల ధరలు మాత్రం రూ. రెండు లక్షలకు పైగానే పలుకుతున్నాయి. ధూల్‌పేట్‌తో పాటు నాగోల్, ఎల్బీనగర్, ఉప్పల్, కూకట్‌పల్లి, హౌసింగ్‌బోర్డు, మియాపూర్ తదితర ప్రాంతాల్లో విగ్రహాల అమ్మకాలు ఊపందుకున్నాయి. 20 ఫీట్ల ఎత్తు ఉన్న విగ్రహాలు గత సంవత్సరం రూ.1లక్ష ఉండగా ఇప్పుడు రూ. 1లక్షా 40వేలు పలుకుతున్నాయి. ఎక్కువ మంది కొను గోలు చేసే 12 ఫీట్లు, 16 ఫీట్ల విగ్రహాల ధరలు కూడా భారీగా పెరిగాయి. ఖైరతాబాద్, బాలాపూర్ సహా ప్రధాన మండపాలకు ఏ మాత్రం తీసిపోని విధంగా అపార్ట్ మెంట్లు, బహుళ అంతస్తుల భవనాలు భారీ మండపాలను ఏర్పాటు చేస్తున్నాయి.

# మట్టి విగ్రహాలకు పెరిగిన ఆదరణ

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రి ఉత్సవాలకు భాగ్యనగరం ముస్తాబవుతుంది. నేటి నుంచి పదకొండు రోజులపాటు అత యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగే ఉత్సవాలను ప్రారంభించుకునేందుకు మండప నిర్వాహకులు ఏర్పాట్లు చేయగా.. మూడో రోజు నుంచి ప్రారంభమయ్యే నిమజ్జనోత్సవానికి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. నగరంలోని పలుప్రాంతాల నుంచి ఇప్పటికే నిర్వాహకులు ముందుగానే విగ్రహాలను తరలించి కమ్యూనిటీ హాళ్లు, అపార్ట్‌మెంట్లు, సెల్లార్‌లో ఏర్పాటుకు సిద్ధం చేసుకున్నారు. అందుకు ఖర్చుకు వెనకాడకుండా మండపాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఓవైపు మండపాలను సుందరంగా ముస్తాబు చేస్తూనే ధూల్‌పేట్, శివారల్లోని బాలానగర్, ఉప్పల్, మూసాపేట్, ఆటోనగర్ ప్రాంతాల నుంచి వినాయకులను తరలిస్తున్నారు. అంతేకాకుండా విగ్రహాలు, మండపాలకు కావాల్సిన సామాగ్రిని అక్కడే కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు. గత ఏడాది కంటే విగ్రహాల ధరలు రెట్టింపు అవ్వడంతో మట్టి వినాయకులకు పూజలు చేయటానికి ప్రజలు ఆశక్తి చూపుతున్నారు. పర్యావరణ పరిరక్షకులు భారీ ఈ విగ్రహాలును ఉచితంగా పంపిణీ చేశారు.

# భగ్గుమన్న పూల ధరలు

### కనకాంబరం కే.జీ 2 వేలు

### కిందకు దిగిరానన్న పూల ధరలు

### కొనుగోలుదారులతో కిటకిటలాడిన ఇంద్రారెడ్డి పూల మార్కెట్

### పూలపై వర్షం ఎఫెక్ట్

**మెహిదీపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త :** పూల ధరలు భగ్గుమన్నాయి. ఏ పూలను కొందామన్న కొండెక్కి కూర్చున్నాయి. ఎంతకు కిందికి దిగిరాక పోవడంతో చేసేది ఏమీ లేక కొనుగోలుదారులు ఒకింత అసహానానికి లోనవుతూ పూలను కొనుగోలు చేస్తున్నారు. మామూలు సమయంలో ఏ మాత్రం రేటు పలకని పూలు సైతం పండగల సమయంలో కొండెక్కి కూర్చోవడంతో కొనుగోలుదారులు పూలను కొనలేని పరిస్థితి నెలకొంటుంది. మరి ముఖ్యంగా పండుగల సమయంలో పూల ధరలు మూడు, నాలుగు రెట్లు పెరుగుతుండడంతో ఏ పూలను కొనాలన్న మిగతా 3లో


కొనుగోలుదారులతో కిటకిటలాడిన పూల మార్కెట్

# ఆర్టీసీ బస్సులో మంటలు

### దగ్ధమైన ఇంజిను భాగం

### తప్పిన పెను ప్రమాదం


మంటల్లో దగ్ధమవుతున్న ఆర్టీసీ బస్సు

**మెహిదీపట్నం, ఆగస్టు 26,** ప్రభాతవార్త :ఆర్టీసీ బస్సులో మంటలు చెలరేగి ఇంజన్ పూర్తిగా దగ్ధమైన ఘటన మెహిదీపట్నంలో జరిగింది. డిపో మేనేజర్ కృష్ణమూర్తి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మెహిదీపట్నం డిపోకి చెందిన టీఎస్ 07యూసీ 0279 బస్సు మంగళవారం ఉదయం మొయినాబాద్ నుంచి మెహిదీపట్నం డిపోకు వస్తుంది. ఈ క్రమంలో మెహిదీపట్నంలోని పిల్లర్ నెంబర్ 9 వద్ద ఉన్న చివరి బస్ స్టాప్ లో ప్రయాణికులను దింపేశాడు. అనంతరం బస్సును స్టార్ట్ చేసేందుకు డ్రైవర్ ప్రయత్నించగా స్టార్ట్ కాకపోవడంతో డ్రైవర్ దానిని ఇంజన్ భాగంలో రిపేరు చేసేందుకు ప్రయత్నించాడు. కాగా ఒక్కసారిగా ఇంజన్ లో మంటలు చెల్లరేగి ముందు భాగంలోని మూడు సీట్ల వరుసల వరకు పూర్తిగా దగ్ధమైపోయింది. బస్సులో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దీంతో కొద్ది సేపు మెహిదీపట్నంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### -మట్టి వినాయకుడిని పూజించి కాలుష్యాన్ని నివారించండి

### -జిల్లా ప్రజలకు కలెక్టర్ హరిచందన దాసరి పిలుపు

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** మట్టి గణపతి విగ్రహాలను పూజిద్దామని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి పిలుపునిచ్చారు. ఈమేరకు మంగళవారం షేక్‌పేట్‌లోని వివేకానంద కాలనీలో షేక్ పేట్ డెవలప్మెంట్ ఫోరం ఆధ్వర్యంలో వినాయక చతుర్ధతి సందర్భంగా ఫ్రీ ఈకో ఫ్రెండ్లీ గణేష్ ఐడియల్స్ (మట్టి విగ్రహాలు) పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు కాలుష్య ప్రభావాలు, సరస్సులు కాపాడుకోవడం, మన భవిష్యత్తును కాపాడుకోవడం అలాగే పర్యావరణ పరిరక్షణపై జిల్లాలో అవగాహన కార్యక్రమాలు ఎక్కువగా చేపట్టి మార్పు తీసుకువచ్చే లక్ష్యాన్ని వివరించారు. పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతని మట్టితో చేయబడిన ప్రతిమాలను వినియోగించాలని అన్నారు. అదేవిధంగా జిహెచ్‌ఎంసి ద్వారా ఒక లక్ష, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ద్వారా లక్ష అలాగే హెచ్‌ఎండిఏ ద్వారా లక్ష విగ్రహాలను అందించనున్నట్లు వివరించారు. అదేవిధంగా జిల్లాలోని 40కు పైగా బీసీ సొసైటీలలో గల కుమ్మరిలు, శాలివాహనుల ఆధ్వర్యంలో జిల్లాలోని రైతు మార్కెట్లలో మట్టి విగ్రహాలను విక్రయం చేయడం జరుగుతుందని జిల్లా ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తదుపరి కాలనీలోని రహదారిని, చెరువును ఆమె పరిశీలించి సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అభివృద్ధి ఫోరం అధ్యక్షులు పూస చరణ్ కుమార్ మాట్లాడుతూ ఏర్పాటుచేసిన ఫోరం ద్వారా ప్రజలకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని కలెక్టర్‌కి వివరించగా ఈ సందర్భంగా ఆమె అభినందించారు. తదుపరి విద్యార్థులకు, ప్రాంత వాసులకు వినాయక విగ్రహాలను అందచేసి పండుగ శుభాకాంక్షలు తెలి పారు. ఈకార్యక్రమంలో జిహెచ్‌ఎంసి డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, బీసీ సంక్షేమ శాఖ ఉపసంచాలకులు జి ఆశన్న, కాలుష్య నియంత్రణ బోర్డు ఈఈ సురేష్, నిర్వాహకులు, ప్రాంతవాసులు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు మట్టివిగ్రహాలను పంపిణీ చేస్తున్న కలెక్టర్ హరిచందన

# 15 నుంచి జాతీయ నాటకోత్సవాలు

### తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటకశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు

**రవీంద్రభారతి, ఆగస్టు 26 ప్రభాతవార్త :** తెలంగాణ రంగస్థల, సాంస్కృతిక సంపదను ఒకే వేదికపైకి తీసుకురావడానికి 3రోజులపాటు ప్రతిష్టాత్మక కోహినూర్ థియేటర్ కార్నివాల్ తెలంగాణ జాతీయ నాటకోత్సవాలు ఉపయుక్తమవుతాయని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, ఆబ్కారీశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అంతేకాకుండా తెలంగాణ జానపద కళలు, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రత్యేక ప్రాధాన్యతను కల్పించడమే ధ్యేయమన్నారు. ఈమేరకు సంబంధిత లోగో, పోస్టర్, బ్రోచర్లను రవీంద్రభారతి ప్రాంగణం కళాభవన్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మిగతా 3లో



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి కృష్ణారావు

# 27 మంది సైబర్ నేరగాళ్ల అరెస్ట్

### 80 మంది బాధితులకు రూ.1.56 కోట్ల రీఫండ్

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్ల ఆగడాలకు అడ్డుఅదుపు లేకుండా పోతోంది. అమాయకపు ప్రజల ఆశలను అసరాగా చేసుకొని, తమ మాయమాటలతో మభ్యపెట్టి అందినంతా దోచుకుంటున్నారు. ఈ క్రమంలో సైబరాబాద్ కమిషనరేట్ సైబర్ క్రైమ్ పోలీసులు ఈ నెల 19వ తేదీ నుంచి 25వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 19 కేసులతో ప్రమేయమున్న దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 27 మంది సైబర్ నేరస్తులను అరెస్ట్ చేసినట్లు సైబర్ క్రైమ్ డీసీపీ బి.సాయిశ్రీ మంగళవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. నిందితుల నుంచి 8 సెల్‌ఫోన్లు, 6 సిమ్‌కార్డులు, చెక్కు బుక్కులు తదితరవి స్వాధీనం చేసుకున్నామన్నారు. దీంతో పాటు కోర్టు ఉత్తర్వుల మేరకు సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి మిగతా 3లో

# తాకట్టుపెట్టిన బంగారంతో జంప్

### ఫిలింనగర్‌లో ఘరానా మోసం

### పోలీసులను ఆశ్రయించిన రెండు వందల మంది బాధితులు

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** నగరంలోని ఫిలింనగర్‌లో ఘరానా మోసం వెలుగులోకి వచ్చింది. కుదువ పెట్టిన నగలతో వ్యాపారి ఉడాయించడంతో అతని దగ్గర బంగారం కుదువ పెట్టిన స్థానికులు లబోదిబోమన్నారు. ఫిలింనగర్‌లో మాణిక్ జ్యూవెలరీస్ పేరుతో మాణిక్ అనే వ్యక్తి నగల అమ్మకాలు, కుదువ వ్యాపారం చేస్తున్నాడు. మాణిక్ చౌదరి షాపు కొన్నేళ్ల నుంచి ఉండటంతో స్థానికులు నమ్మకంతో అతని దగ్గర నగలు కుదువ పెట్టారు. అయితే వారం రోజులుగా మాణిక్ చౌదరి షాప్ తెరవడం లేదు. ఇంట్లో కూడా ఎవరూ లేరు. మాణిక్ చౌదరికి కాల్ చేసినా కలవడం లేదు. ఊహించని ఈ పరిణామంతో మాణిక్ చౌదరి ఉడాయిం చాడని స్థానికులకు విషయం అర్థమైపోయింది. మోసపో యామని గ్రహించిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్‌కు బాధితులు క్యూకట్టారు. సుమారు రెండు వందల మంది బాధితులు ఉంటారని అంచనా. చాలామంది బాధితులకు ఈ విషయం తెలిసి నగల షాప్ దగ్గరకు వెళ్లి చూశారు. బాధితులకు మద్దతుగా జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ పోలీసులతో మాట్లాడి న్యాయం చేయిస్తానని హామీ ఇచ్చారు.

**అసలేం జరిగిందంటే..**

అత్యవసర ఆర్థిక అవసరాల కోసం తమ వద్ద ఉన్న తులాల కొద్దీ బంగారాన్ని తాకట్టు పెట్టి వేలలో డబ్బులు తీసుకున్న వారిని మాణిక్ జువెలరీస్ నట్టేట ముంచింది. ఫిలింనగర్ గౌతమ్‌నగర్ బస్తీలో రాజస్థాన్‌కు చెందిన మాణిక్ చౌదరి కొన్ని సంవత్సరాల క్రితం అతని పేరుపైనే ఒక బంగారు దుకాణాన్ని తెరిచాడు. ఏళ్ల తరబడి షాపు కొనసాగుతుండటంతో స్థానికులంతా అతనిపై నమ్మకం పెంచుకున్నారు.

కుటుంబ ఆర్థిక అవసరాల కోసం తమ దగ్గర ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి కొద్దిపాటి డబ్బులు మాత్రమే తీసుకున్నారు. ఓ మహిళ ఆరు తులాలు బంగారాన్ని తాకట్టు పెట్టి కేవలం లక్ష రూపాయలు మాత్రమే తీసుకుంది. ఇలా ఎంతోమంది తమ బంగారాని కంటే అతి తక్కువ రుణాన్ని పొందారు. కొందరు తాకట్టు పెట్టిన బంగారాన్ని తిరిగి పొందేందుకు అతని వద్ద తీసుకున్న రుణాన్ని సైతం చెల్లించారు. బ్యాంకుల్లో లాకర్లో ఉన్న బంగారాన్ని తీసుకువచ్చి ఇస్తానని నమ్మించిన డబ్బులు కట్టించుకున్నాడు. సోమవారం షాపు మూసివేసి ఉండడంతో అనుమానం వచ్చిన బాధితులు ఆరా తీసేందుకు ప్రయత్నించగా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో తాము మోసపోయామని గ్రహించి లబోదిబోమంటూ ఫిలింనగర్ పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఫిలింనగర్ పోలీసులు పరారీలో ఉన్న మాణిక్ చౌదరి ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు.


మాణిక్ జ్యూవెలరీస్ అధినేత మాణిక్



మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవరం

## పేదల ఫంక్షన్ హాల్‌లో అసాంఘిక పనులు

**అధికారులపై ఎమ్మెల్యే మాధవరం తీవ్ర అసహనం**

**కెపిహెచ్బి కాలనీ, ఆగస్టు 26, ప్రభాతవార్త :** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కేపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, అధికారులతో కలిసి కెపిహెచ్బి డివిజన్‌లోని నాలుగో ఫేస్‌లో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌ను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఫంక్షన్ హాల్ పరిస్థితి చూసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు ఉపయోగపడుతుందన్న ఉద్దేశంతో ఈ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మించామన్నారు. ఎంతోమంది నిరుపేదలు ఆనాడు దీనిని పెళ్లిళ్ల, ఇతర శుభకార్యాలకు ఉపయోగించుకున్నారనీ కానీ నేడు కనీస మెయింటినెన్స్ కూడా చేయకుండా వదిలేయడం వల్ల అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిందని మండిపడ్డారు. జంతువులు వ్యర్థాలతో అద్దాలు పగిలిపోయి అస్తవ్యస్తంగా తయారవడం శోచనీయమన్నారు. నిరుపేదలకు ఉపయోగపడే విధంగా మరమ్మతులు చేసి సుందరంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఈఈ రమేష్, డి ఈ శంకర్, అధికారులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బస్తీ బాటలో పాల్గొన్న విద్యుత్ శాఖ అధికారులు

## విద్యుత్ స్తంభాలపై కేబుళ్లు తొలగింపు

**బేగంపేట ఆగస్టు 26,ప్రభాతవార్త :** సికింద్రాబాద్ సర్కిల్ ప్యారడైజ్ డివిజన్‌లోని జనరల్ బజార్ సెక్షన్‌లోని బర్ధన్ కాంపౌండ్‌లో మంగళవారం విద్యుత్ శాఖాధికారులు బస్తీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. మెట్రో జోన్ చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్, ఎస్ఈ గోపయ్య, డిఈ బ్రహ్మానందం, ఏడీఈలు శివప్రసాద్, ఆదినారాయణ, జనరల్ బజార్ ఏఈ కాసం రవికుమార్‌లు పాల్గొన్నారు. సరోజినీదేవి రోడ్‌లో విద్యుత్ స్తంభాలకు వేలాడుతున్న కేబుల్, ఇంటర్నెట్ కేబుల్స్‌ను సిబ్బంది తొలగించారు.




ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులను సత్కరిస్తున్న దృశ్యం

## నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలి

**నార్సింగి, ఆగస్టు 26 ప్రభాతవార్త :** మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పిఎంశ్రీ ఎన్నికలు నిర్వహించారు. సాధారణ ఎన్నికల తరహాలో ఎన్నికల ప్రక్రియ సాగింది. పాఠశాల బాలికల అధ్యక్షురాలిగా పదో తరగతి విద్యార్థిని ఎ.కావేరీ 54 ఓట్ల మెజారిటీతోను, బాలుర అధ్యక్షుడిగా పదో తరగతి విద్యార్థి ఎం.వివేక్ ఒక్క ఓటుతోను విజయం సాధించారు. విజేతలను మాజీ వైస్ ఛైర్మన్ కె.నరేందర్‌రెడ్డి సత్కరించారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నిరంజన్, నాయకులు బీరప్ప, రవికాంత్‌రెడ్డి, శివ, ఉపాధ్యాయులు వరలక్ష్మీ, విజయ్, సత్యం, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



పాతఅల్వాల్, సిటిజన్ కాలనీ వెల్ఫేర్ అసోషియేషన్ నూతన కమిటీని వెల్లడిస్తున్న అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రసన్నకుమార్, ప్రధాన కార్యదర్శి నీలవేణి తదితరులు

## సిటిజన్ కాలనీ అధ్యక్షుడిగా ప్రసన్న కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** నగరంలోని పాతఅల్వాల్, సిటిజన్ కాలనీ వెల్ఫేర్ అసోషియేషన్ నూతన అధ్యక్షుడిగా కె.వి.ప్రసన్నకుమార్ ఎన్నికయ్యారు. అలాగే కాలనీ ఉపాధ్యక్షుడిగా ఎ. భిక్షపతిరెడ్డి. ప్రధాన కార్యదర్శిగా బి.నీలవేణి, సంయుక్త కార్యదర్శిగా నోయల్ జి. నోగిరో, కోశాధికారిగా విఘ్నేశ్వర్(విక్కి)లను కాలనీవాసులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ప్రసన్నకుమార్, ప్రధాన కార్యదర్శి నీలవేణిలు మాట్లాడుతూ అందరి సహకారంతో సమైక్యంగా కాలనీ అభివృద్ధితో పాటుగా అందరి సంక్షేమానికి పాటుపడతామని స్పష్టంచేశారు. ప్రధానంగా కాలనీ సమగ్రాభివృద్ధికి కార్యచరణతో ముందుకెళతామని వెల్లడించారు. ఇట్టి అవకాశాన్ని ఇచ్చిన కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారిస్తామని పేర్కొన్నారు.




ప్రసంగిస్తున్న చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాజూనాయక్

## సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**చిక్కడపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త:** విద్యార్థినీ విద్యార్థులు విద్యాభివృద్ధిలో రాణించి సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాజూనాయక్ అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి విఎస్‌టి యూనియన్ ఆడిటోరియంలో న్యూ ఎరా జూనియర్ కలాశాల, అకాడమి నిర్వహణలో 'సంకల్ప్ దివస్-2025' కార్యక్రమం కళాశాల అధినేత డాక్టర్ శ్రీభాష్యం శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ముఖ్యంగా మత్తుపదార్థాలకు, చెడు వ్యసనాలకు బానిసకాకుండా ఉత్తమ విద్యార్థిగా గుర్తింపు సాధించాలన్నారు.

# వెల్లివిరిసిన పర్యావరణ స్ఫూర్తి

## స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పలు చోట్ల మట్టి విగ్రహాల పంపిణీ



జూబ్లీహిల్స్‌లోని భారతీయ విద్యాభవన్స్ పబ్లిక్ స్కూల్‌లో పండ్లు, కూరగాయలతో తయారు చేసిన వినాయకుడి ప్రతిమలు

**జూబ్లీహిల్స్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్‌లోని భారతీయ విద్యాభవన్స్ పబ్లిక్ స్కూల్‌లో మంగళవారం వినాయకచవితి వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు వివిధ పండ్లు, కూరగాయలతో వినాయకుడి రూపును తీర్చిదిద్దారు. మట్టి గణపతులను విద్యార్థులు పత్యక్షంగా తయారు చేశా రు. వివిధ సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిం చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అరుణ శ్రీ పాల్గొన్నారు. ఆత్మకూరి రామారావు పాఠాశాలలో సైతం వినాయక చవితి వేడుకలను నిర్వహించిన మరో కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీలతానాయర్




మోండా డివిజన్‌లో మట్టి గణపతులు అందజేస్తున్న కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

పాల్గొన్నారు.

**బేగంపేట:** ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పూజించడం వల్ల ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుందని ఉత్తర మండలం డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్ అన్నారు. మంగళవారం రాంగోపాల్‌పేట డివిజన్ సోమసుందరం వీధిలో



సగర సంగం ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న దృశ్యం

మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహాలు, తులసి మొక్కల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మక్తాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జలంధర్ గౌడ్, అడిషినల్ డీసీపీ అశోక్, మహంకాళీ ఏసీపీ సైదయ్య, ఇన్స్‌పెక్టర్ పరుశురాం, నర్సింగరావు,



వినాయక ప్రతిమలను అందిస్తున్న కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్

రామకృష్ణ, ఎస్సైలు మక్తాల తదితరులు పాల్గొన్నారు.

**అడ్డగుట్ట:** అడ్డగుట్ట డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న మంగళవారం అడ్డగుట్టలో మట్టి గణపతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దేవయ్య, రామప్ప, జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు. మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక రెజిమెంటల్ బజార్, చిపురుబస్తీ, పరికి బస్తీ, అంబేద్కర్ నగర్, లోహియ నగర్, మారేడ్‌పల్లి డబుల్‌బెడ్‌రూమ్ కాలనీ ప్రాంతాల్లో మట్టి గణపతులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చిన్నవీరయ్య, జిత్తూ, ప్రశాంత్, రాహుల్, సాయి, విశాల్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

**నార్సింగి :** మణికొండ మున్సిపాలిటీలోని ఆర్.కే సర్కిల్, అల్కాపూర్ టౌన్‌షిప్ ప్రాంతాలలో మట్టి గణపతి ప్రతిమలను దాతలు, రాజకీయ నాయకులు ప్రజలకు, భక్తులకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు బుద్ధోలు శ్రీరాములు, ఏర్పుల కుమార్, ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ అధ్యక్షులు వంశీ తదతరులు పాల్గొన్నారు.

**కెపిహెచ్బి కాలనీ :** జగద్గిరిగుట్ట సగర సంగం ఆధ్వర్యంలో మంగళవారం షిరిడి హిల్స్‌లోని సగర సంగం కార్యాలయంలో మట్టి వినాయకుని ప్రతిమలను పంపిణీ చేశారు. సగర సంగం అధ్యక్షులు రామకృష్ణ సాగర్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ సాగర్, కోశాధికారి భీమయ్య సాగర్, స్టీరింగ్ కమిటీ చైర్మన్ కె.పి రాంసాగర్, వైస్ చైర్మన్ ఎం రాములు సాగర్ తదితరులు పాల్గొన్నారు. మరోవైపు



అడ్డగుట్టలో మట్టి గణపతులను అందజేస్తున్న కార్పోరేటర్ లింగాని ప్రసన్న తదితరులు

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఏ.ఎస్ రాజు నగర్ కమిటీ హాల్ వద్ద పర్యావరణ పరిరక్షణలో భాగంగా నిర్వహించిన మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొని మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్ రాజు అసోసియేషన్ ప్రెసిడెంట్ వి.ఎల్ నర్సింహా రావు, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

**మెహిదీపట్నం:** కార్వాన్ పద్మశాలి సంఘం, యువజన మహిళ సంఘాల ఆధ్వర్యంలో మట్టి




అల్కాపూర్ టౌన్‌షిప్‌లో ప్రతిమలను పంపిణీ చేస్తున్న దృశ్యం

గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఉత్తర పల్లి కృష్ణ, యువజన సంఘం అధ్యక్షులు గంజి రఘునాథ్, మహిళ అధ్యక్షురాలు లావణ్యలు పాల్గొన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు జిత్తు క్రాంతి సంతు దయానంద్‌లు పాల్గొన్నారు.



శేరిలింగంపల్లిలో మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న సతీష్‌రావు

**అల్వాల్ :** వెంకటటాపురం కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్ మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. పర్యావరణానికి హాని కలిగించని మట్టి గణనాదులను ప్రజలు ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో పండుగను పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగానికి ప్రజలు



నల్లకుంటలో పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ వై.అమృత తదితరులు

సహకరించాలని కోరారు.

**యాకుత్‌పుర :** పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతీ ఒక్కరూ మట్టితో రూపొందించిన గణపతి విగ్రహాలను ఏర్పాటు చేయాలని జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా పాతబస్తీ పూల్‌బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో మంగళవారం ఆయన మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మట్టితో తయారు చేసిన విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో చాంద్రాయణగుట్ట డిఎంసి సురేందర్, యుసిడి విభాగం డిపిఓ కరుణాకర్ పాల్గొన్నారు.

**బేగంపేటలో 883 విగ్రహాలు**

**బేగంపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త :** బేగంపేట డివిజన్ పరిధిలోని బేగంపేటలో ఈ ఏడాది 639 వినాయక విగ్రహాలు, బోయిన్‌పల్లి పరిధిలో 244 వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసినట్లు ఎసిపి గోపాలకృష్ణమూర్తి తెలిపారు. వినాయకుని ఉత్సవాల కోసం బలవంతపు వసూళ్లు చేయరాదన్నారు. అలాంటి వారిపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**చిక్కడపల్లి :** పర్యావరణానికి హానికారం కాని మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. గాంధీనగర్ డివిజన్లోని సిద్ధంశెట్టి అపార్ట్మెంట్ వద్ద బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముఠా నరేశ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ



మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న డిసిపి సాధన రష్మీ పెరుమాళ్

నాయకులు కుమార స్వామి, నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అడిక్‌మెట్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్ ఆధ్వర్యంలో గ్రేటర్ వైశ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ జరిగింది. అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులఉ యాష్కి వివేక్, చిట్టిమళ్ళ సాకేత్, కోశాధికారి తాటికొండ ఉపేందర్ గుప్త, ప్రాజెక్ట్ బృందం సభ్యులు గుండ వెంకటరమణ, పవన్ గజవాడ, బిజెపి నేత వంశీ తదితరులు పాల్గొన్నారు.

**హైదరాబాద్, ఆగస్టు 23 ప్రభాతవార్త:** నల్లకుంట డివిజన్ ఓల్డ్ రామాలయం వీధిలో స్థానిక కార్పొరేటర్ వై.అమృతతో కలిసి అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్. మంగళవారం మట్టి గణపతులను



మణికొండ ఆర్.కే సర్కిల్‌లో పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఉచితంగా పంపిణీ చేశారు. హెచ్ఎండిఏ,హైదరాబాద్ సిటీ వరం, హైదరాబాద్ జిందాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో హైదరాబాద్ సిటీ ఫోరం, హైదరాబాద్ జిందాబాద్ కమిటీ సభ్యులు, డివిజన్ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ మేడి ప్రసాద్ కాలనీవాసులు పాల్గొన్నారు. అనంతరం



కార్వాన్ మార్కండేయ భవన్‌లో మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న పద్మశాలి సంఘం నేతలు



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి



మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాలన



మట్టివినాయకులను పంపిణీ చేస్తున్న బిజెపి డివిజన్ అధ్యక్షుడు సాయికృష్ణయాదవ్

గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద భక్తులకు ఉచితంగా మట్టి గణపతులను అందజేశారు.



నారాయణగూడ మెల్కోటి పార్కులో మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్న బిజెపి నేత అభిషేక్ యాదవ్, భూషణ్‌రావు తదితరులు

## అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాలి

**కెపిహెచ్బి కాలనీ, ఆగస్టు 26, ప్రభాతవార్త:** కోర్టు విధుల్లో భాగంగా వెళ్లిన న్యాయవాది తన్నీరు శ్రీకాంత్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ కూకట్పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం కోర్టు విధులను బహిష్కరించి కోర్టు ముఖద్వారం ముందు నిరసన తెలిపారు. కూకట్పల్లి కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాది తన్నీరు శ్రీకాంత్ కోర్టు బెయిలిఫ్‌తో కలిసి కోర్టు ఆర్డర్ను అమలు పరచడానికి ఎక్స్యూషన్ ఆర్డర్ ఫర్ ప్రాపర్టీకి వెళ్లిన న్యాయవాది శ్రీకాంత్ తోపాటు కోర్టు సిబ్బందిపై చేసిన దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలని న్యాయవాదులు పిలుపునిచ్చారు. తరచూ న్యాయవాదులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను తక్షణమే తీసుకురావాల్సిన అవసరం ఉందని, దీనిపై రాష్ట్రవ్యాప్తంగా న్యాయ వాదులు అందరిని కలుపుకొని తెలంగాణ ఉద్యమ తరహాలో పోరాడి సాధించాల్సిన అవసరం ఉందని న్యాయ వాదులు అభిప్రాయ పడ్డారు. కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్ర మంలో సీనియర్ జూనియర్ న్యాయ వాదులు పాల్గొని సహచర న్యాయవాదిపై జరిగిన దాడి పట్ల తమ నిరసన తెలిపారు. కూకట్పల్లి కోర్టు బారాసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులతో పాటు సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



కోర్టు ముఖద్వారం ముందు నిరసన తెలుపుతున్న న్యాయవాదులు



కల్వర్టును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

## కానాజీగూడ కల్వర్టును అందుబాటులోకి తెస్తాం

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

**అల్వాల్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** కానాజీగూడ కల్వర్టును త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ ఇతర బిఆర్ఎస్ నాయకులుతో కలిసి 2.30కోట్లు వ్యయంతో జరుగుతున్న పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. కల్వర్టు నిర్మాణానికి సంబంధించిన నిధులు సమీకరణకు అనేక వ్యయ ప్రయాసలు పడాల్సి వచ్చిందన్నారు. ప్రజా అవసరాలు కోసం పోరాటాలు చేయడం తప్పదని తెలిపారు. నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయన్నారు. అభివృద్ధికి ప్రజలు సహకాం అవసరమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు అనీల్ కిషోర్, డోలి రమేష్, పరమేష్, శోభన్ రాము యాదవ్, జగదీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్

## ద.కొరియా ప్రతినిధులతో ఎమ్మెల్యే సమావేశం

**కంటోన్మెంట్,ఆగస్టు 26 ప్రభాతవార్త:** ప్లాస్టిక్, కాలుష్య రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ సూచించారు. మంగళవారం పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దక్షిణ కొరియాకు చెందిన ఓ స్వచ్ఛంద సంస్థతో ఆయన సమావేశమై కాలుష్య నివారణై పలు సూచనలు ఇచ్చారు.




చెక్కును అందజేస్తున్న టీ.ఎన్.శ్రీనివాస్

## రూ.24 లక్షల సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కు పంపిణీ

**కంటోన్మెంట్,ఆగస్టు 26 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ 2వ వార్డు రసూల్ పురకు చెందిన విఠలా చారికి మెరుగైన వైద్యం కోసం సిఎం.ఆర్.ఎఫ్.నుంచి మంజూరైన 24 లక్షల చెక్కును మంగళవారం బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అజయ్ యాదవ్, దేవులపల్లి శ్రీను,నాగరాజు, శ్యామ్‌రెడ్డి, నర్సింహ్మా, కిట్టు తదితరులు పాల్గొన్నారు.



సాలార్‌జంగ్ మ్యూజియంలో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న మ్యూజియం కీపర్ డాక్టర్ కుసుమ్

## ఆకట్టుకున్న గణనాథుని ఫోటో ప్రదర్శన

**చార్మినార్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** వినాయక చవితి సందర్భంగా సాలార్‌జంగ్ మ్యూజియంలో మంగళవారం శ్రీ గణేష్‌పై ప్రత్యేక ఫోటో ప్రదర్శన ఏర్పాటు చేశారు. సాలార్‌జంగ్ మ్యూజియం కీపర్ డాక్టర్ కుసుమ్ ప్రత్యేక ఫోటో ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాలార్‌జంగ్ మ్యూజియంలో పలు అంశాలపై ప్రత్యేక ఫోటో ప్రదర్శనలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. శ్రీ వినాయకునికి సంబంధించిన దాదాపు నలభై చిత్రాలు ప్రత్యేక ఫోటో ప్రదర్శనలో ఉన్నాయి.ఈ కార్యక్రమంలో మ్యూజియం అధికారులు నాయక్‌తో పాటు ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.




ఉత్సవాల్లో పాల్గొన్న విద్యార్థులు

## టీవీఆర్ స్కూల్‌లో సందడిగా చవితి ఉత్సవాలు

**జీడిమెట్ల, ఆగస్టు 26, ప్రభాతవార్త:** టీవీఆర్ మోడల్ హైస్కూల్ అపురూప కాలనీ, సత్యవాణి విద్యానికేతన్ ఎస్ ఆర్ నాయక్ నగర్ స్కూల్స్‌లో మంగళవారం టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి.వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జయరాజ్, అకాడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## బిసిల రిజర్వేషన్‌ల పెంపుపై ఆందోళనకు కార్యాచరణ

**సైఫాబాద్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిసిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్‌లను 42 శాతంకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచకుండా అడుగడుగున అడ్డుపడుతున్నాయని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి భవన్‌ని, గవర్నర్ భవనాన్ని తమ జేబు సంస్థగా మార్చుకున్నాయని ఆయన ఆరోపించారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో జాజుల మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధమైన రాష్ట్రపతి భవన్, గవర్నర్ భవన్‌లను స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకోనికుండా కేంద్రం అడ్డుపడుతున్నదన్నారు. బిసి బిల్లుపై బిజెపి నాయకులు అసెంబ్లీలో బిల్లుకు అమోదం తెలిపి, బయట రకరకాల ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. బిసిల రిజర్వేషన్‌ల పెంపు, భవిష్యత్తు ఉద్యమం, కార్యాచరణపై ఈ నెల 28న హైదరాబాద్ నగరంలో బిసిల సంఘాల విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. బిసి నేతలు గణేషాచారి, కుల్కచర్ల శ్రీనివాస్, విక్రమ్‌గౌడ్, కనకాల శ్యాంకుర్మ, ఉప్పరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

## ఘనంగా బోనాలు ఉత్సవాలు


చీఫ్ వైస్ ప్రెసిడెంట్ అమరేశ్వర్‌ని సన్మానిస్తున్న అధ్యక్షులు నందకిషోర్ తదితరులు

**మలక్ పేట ,ఆగస్టు 26, ప్రభాతవార్త:**
మలక్ పేట జిహెచ్ఎంసి ట్రాన్స్ పోర్ట్ కార్యాలయంలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. భాగ్యనగర్ మున్సిపల్ జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ అనుబంధ సంస్థ భారతీయ మజ్దూర్ సంఘ్ అధ్యక్షులు నందకిషోర్, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కోరుడు అమరేశ్వర్ ల ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. బోనాల ఉత్సవాలకు విచ్చేసిన సలహాదారుడు మల్లికార్జున్ తదితరులతో కలిసి కోరుడు అమరేశ్వర్, నందకిషోర్ తదితరులు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక గా బోనాల ఉత్సవాలు నిలుస్తాయన్నారు. ప్రతి సంవత్సరం మలక్ పేట్ జిహెచ్ఎంసి ట్రాన్స్ పోర్ట్ విభాగం కార్యాలయంలో బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని వివరించారు. ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ వైస్ ప్రెసిడెంట్ దిలీప్ కుమార్, జనరల్ సెక్రెటరీ నక్క రాజేష్, బిఎంఎస్ నాయకులు శంకర్, మనోజ్ కుమార్, ఉద్యోగులు సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు స్టార్టప్‌లపై దృష్టి సారించాలి

### నోబుల్ విద్యాసంస్థల చైర్మన్ ఆర్. రాజేశ్వర్ రెడ్డి

**మలక్ పేట ,ఆగస్టు 26, ప్రభాతవార్త:**
విద్యార్థులు స్టార్టప్ పై దృష్టి సారించాలని నోబుల్ విద్యాసంస్థల చైర్మన్ ఆర్. రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ముసారాంబాగ్ లోని నోబుల్ డిగ్రీ, పీజీ కళాశాల చెందిన సుమారు 250 మంది పైగా విద్యార్థులతో నగరంలోని నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లో పారిశ్రామిక సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్పొరేషన్ జనరల్ మేనేజర్ అబ్దుల్ ఖాదర్ విద్యార్థులతో సంభాషించి నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సొంతంగా స్టార్టప్ కంపెనీలను ఏర్పాటు చేసే ప్రక్రియ పై దృష్టి పెట్టడం కోసం ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వివరించారు. పారిశ్రామిక సందర్శనతో విద్యార్థులకు వ్యవస్థాపకత, వ్యాపార ప్రణాళిక, దేశ ఆర్థిక పురోగతిలో చిన్న తరహా పరిశ్రమల ప్రాముఖ్యత పై అవగాహన ఏర్పడుతుందని తెలియజేశారు. విద్యార్థులలో అంతర్లీనంగా దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి కృషి చేస్తున్నామని వివరించారు. విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని కొత్త కొత్త స్టార్టప్ లప్తై దృష్టి కేంద్రీకరించాలని పేర్కొన్నారు. విద్యార్థి దశ ఎంతో కీలకమై నదని, విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన కల్పిస్తున్నా మని తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న ఆర్టీసి

### -దిల్‌షుక్ నగర్ డిపో మేనేజర్ సమత


డిపో మేనేజర్ సమతను సన్మానిస్తున్న కాలనీవాసులు

**మలక్ పేట ,ఆగస్టు 26, ప్రభాతవార్త:**
ఆర్టీసీ సంస్థ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తోందని దిల్ షుక్ నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ సమత పేర్కొన్నారు. దిల్ షుక్ నగర్ డిపో నుంచి నడుపుతున్న 90డి రూట్ లో ఉన్నటువంటి టెలిఫోన్ కాలనీ, రామకృష్ణాపురం కాలనీ అసోసియేషన్ ప్రతినిధులను డిపో మేనేజర్ సమత కలిసి ఈ రూట్ లో తిరుగుతున్న బస్సుల గురించి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కాలనీ వాసులతో పలు అంశాల గురించి చర్చించి సలహాలు, సూచనలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మైనంపల్లి హనుమంత్ రావు



**నేరెడ్‌మెట్ ఆగస్టు 26.ప్రభాతవార్త**
కౌకూర్ భారత్ నగర్‌కు చెందిన సందపగా రమేష్ న్యూరో సమస్యలతో ఈ నెల 7వ తేదీన నిమ్స్ ఆసుపత్రిలో చేరారు. 12వ తేదీ వరకు చికిత్స పూర్తి అయినా, పూర్తిగా డిశ్చార్జ్ అయ్యేందుకు కావలసిన నిధులు లేకపోవడంతో తన ఇద్దరు కుమార్తెలతో కలిసి ఆసుపత్రిలోనే ఉండిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం ఆల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సామాజిక సేవకుడు తుడిమెళ్ల మల్లికార్జున్ మరియు 133వ డివిజన్ కార్పొరేటర్ జితేందర్ నాథ్ దృష్టికి వెళ్లగా, వారు మైనంపల్లి హనుమంత్ రావు వద్ద వివరించారు. మానవత్వం మరువని అన్నగారు వెంటనే స్పందించి, రమేష్ కుమార్తెకు మైనంపల్లి సామాజిక సేవా సంస్థ ట్రస్ట్ ద్వారా యాభై వేల రూపాయలు సహాయం అందజేశారు. అంతేకాకుండా, నిమ్స్ సూపరింటెండెంట్ సత్యనారాయణతో ఫోన్‌లో మాట్లాడి తగిన రాయితీలు ఇవ్వాలని కోరారు. అదే సందర్భంలో మైనంపల్లి ట్రస్ట్ చైర్మన్ బద్దం మోహన్ రెడ్డి స్వయంగా నిమ్స్ కి వెళ్లి సూపరింటెండెంట్ తో చర్చించారు. ఈ కార్యక్రమంలో కౌకూర్ పెద్దలు శ్రీనివాస్ రావు, భువన్ జ, మోహంతి, రాజేందర్ శర్మ, పంకజ్ త్రిపాఠి పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి : నవజీవన్ రెడ్డి


సమావేశంలో కార్పొరేటర్, సీఐ, ఆయా శాఖల అధికారులు.

**హయత్ నగర్, ఆగస్టు 26 ప్రభాతవార్త:**
గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖలు తగిన ఏర్పాట్లు చేయాలని హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి సూచించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో నవజీవన్ రెడ్డి, నాగరాజు గౌడ్ మాట్లాడుతూ... గణేష్ మండపాల వద్ద రాత్రి వేళలో కమిటీ సభ్యులు కచ్చితంగా ఉండాలని, నాణ్యతతో కూడిన విద్యుత్ తీగలు మాత్రమే వాడాలని, తగిన ఫైర్ సేఫ్టీ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేసుకోవాలని, వీలైతే పోర్టబుల్ సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేసుకోవాల్సిందిగా నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో డీఐ వంశీ క్రిష్ణ, పోలీస్, జలమండలి, విద్యుత్, జాతీయ రోడ్డు విస్తరణ, ఫైర్ స్టేషన్ అధికారులు పాల్గొన్నారు.

## బంజారా బస్తీ వాసులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి : బట్టు దాస్ రావు



ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించిన బట్టు దాస్ రావు, చందు నాయక్ తదితరులు

**మలక్ పేట ,ఆగస్టు 26, ప్రభాతవార్త:** దశాబ్దాల తరబడి శ్రీ శ్రీ బంజారా బస్తీ లో నివాసం ఉంటున్న బస్తీ గుడిసె వాసులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని కోరుతూ హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి డిఆర్ఓ శ్రీధర్ ను దళిత, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బట్టు దాస్ రావు, ప్రధాన కార్యదర్శి చందు నాయక్ లు స్థానిక బస్తీ వాసులతో కలిసి వినతి పత్రం సమర్పించి శ్రీ శ్రీ బంజారా బస్తీ వాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, బాధాకరమైన పరిస్థితులను డిఆర్ఓ కు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవనోపాధి నిమిత్తం గ్రామీణ ప్రాంతాల నుంచి నగరానికి వలస వచ్చిన దళిత, గిరిజన, బిసి పేద వర్గాలకు చెందిన పేద ప్రజలు తీగలగూడ శ్రీశ్రీ బంజారా బస్తీ ప్రాంతంలో గుడిసెలు వేసుకుని గత 30 సంవత్సరాల నుంచి నివసిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో పలుమార్లు హైదరాబాద్ జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, సైదాబాద్ మండల తాహసిల్దార్, స్థానిక ఎమ్మెల్యే కు వినతి పత్రాలను అందజేయడం జరిగిందని వివరించారు. దీంతో సైదాబాద్ మండలం రెవెన్యూ అధికారులు 2021లో శ్రీ శ్రీ బంజారా బస్తీ లో సోషల్ ఎకనామిక్ సర్వేను నిర్వహించి 150 కుటుంబాలను కడుపేద కుటుంబాలుగా గుర్తించారని తెలియజేశారు. ప్రస్తుతం బంజారా బస్తీ లో 2500ల గజాల ఖాళీ స్థలం అందుబాటులో ఉందని ఈ ప్రాంతంలో బస్తీ వాసులకు జి ప్లస్ త్రీ భవనాలు నిర్మించి ఇవ్వాలని వారు పేర్కొన్నారు. డిఆర్ఓ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఖాళీ స్థలం గురించి అధికారులు సర్వే నిర్వహించి ప్రభుత్వ స్థలమా లేక ప్రైవేటు స్థలమా అనే విషయం గురించి పరిశీలిస్తారని, ప్రభుత్వ స్థలమని నిర్ధారిస్తే బస్తీ వాసులకు అక్కడే ఇల్లు నిర్మించి ఇస్తామని, లేకపోతే హైదరాబాద్ జిల్లా పరిధిలో ఎక్కడైనా వారికి ఇల్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బస్తీ వాసులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ సౌత్‌లో మురుగునీరు సమస్య పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి


గాంధీనగర్ సౌత్ కాలనీలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.

**వనస్థలిపురం. ఆగస్టు. 26.ప్రభాతవార్త**
బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని గాంధీ నగర్ సౌత్ కాలనీలో మంగళవారం ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ నందు మీద ఉన్న గుర్రంగుడా అటవీప్రాంతం నుంచి డ్రైనేజి నీరు అక్కడ నుంచి ప్రవహిస్తూ ఇట్టి కాలనీ మొత్తం ముంచెత్తింది అని కాలనీవాసులు ఆరోపించారు. దాదాపు నెలరోజుల నుంచి ఇదే పరిస్థితి నెలకొంది అని అన్నారు. ముందుగా మేము వర్షపునీరు అని అనుకోని వరద తగ్గుతుంది అని భావించి పట్టించుకోలేదని అన్నారు. ఇప్పుడు గుర్రంగుడా అటవీప్రాంతం నుంచి డ్రైన్ నీరు వస్తుంది అని అన్నారు. రోడ్లు పాకురు పట్టి, నడవడానికి వీలు లేకుండా ఉందని, విపరీతంగా దోమలు, భయంకరమైన దుర్వాసన రావడం జరుగుతుంది అని అన్నారు. అసలే వర్షాకాల నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి రోగాలు రావడం జరుగుతుంది. కావున మాకు అట్టి డ్రైన్ నీటి నుంచి విముక్తి కలిగించాలని కోరారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ సాగర్ కాంప్లెక్స్ నుంచి ఏదైతే డ్రైనేజీ వస్తుందో సాగర్ కాంప్లెక్స్ దగ్గర ఉన్న కల్వర్టు క్రింద ట్రంక్ లైన్‌లో కలపకుండా అట్టి డ్రైనేజీ గుర్రంగూడా ఫారెస్ట్ గుండా మీ యొక్క కాలనీ విన్నూత కాలనీ, గాంధీ నగర్ సౌత్ నందు ప్రవహిస్తుంది తెలిపారు. కావున వారి వెంట ఉన్న అధికారులతో మాట్లాడుతూ ప్రస్తుతానికి తాత్కాలిక ఉపశమనం కలిగించాలని రాబోయే రోజుల్లో పూర్తి స్థాయిలో విముక్తి కలిగిస్తామని హామీ ఇచ్చారు. ఎవరు ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుత అసౌకర్యానికి చింతిస్తున్నామని అన్నారు. తప్పకుండా పూర్తి స్థాయిలో డ్రైన్స్ సమస్యల నుంచి విముక్తి కల్పించే బాధ్యత తనదేనని అన్నారు. కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, ఫారెస్ట్ అధికారులు కస్నా నాయక్, జీ.హెచ్.ఎం.సీ.అధికారులు సతీశ్ నాయకులు ముద్దగోని సుమన్ గౌడ్, ముద్దగోని సతీష్ గౌడ్, అమర్త్య రెడ్డి, గాంధీ నగర్ సౌత్ అధ్యక్షులు కృష్ణరెడ్డి, హరిహారపు రంగ అధ్యక్షులు శంకరయ్య, సెక్రటరీ సందీప్ రెడ్డి, వినూత్న ఎంక్లేవ్ అధ్యక్షులు నరేన్ రెడ్డి, లుంబిని ఏలేట్ అధ్యక్షులు సునీల్‌రెడ్డి, గాంధీ నగర్ అధ్యక్షులు మల్లారెడ్డి పాల్గొన్నారు.

## భాగ్యనగర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు


ఉప్పల్‌లో వినాయక నిమజ్జన కొలను వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న భాగ్యనగర్ ఉత్సవ సమితి నేతలు

**ఉప్పల్, ఆగస్టు 25 ప్రభాతవార్త :** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ కన్వీనర్ ఎల్లగొని ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉత్సవ సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ పూర్తి కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ కో కన్వీనర్‌లు గా వర్కల రాజేందర్‌గౌడ్, చిలుగూరి శ్రీకాంత్‌లను ఎన్నుకున్నారు. ఉప్పల్ డివిజన్ ఇంచార్జీలుగా ఈదులకంటి నవీన్ గౌడ్, జిహెచ్ఎంసి ఇంచార్జ్ రావుల అఖిలేష్ గౌడ్, మీడియా ఇంచార్జీగా దువ్వాల రమేష్, వాహనాల రవాణా ఇంచార్జీగా శ్రీరామ్, విజయ్ లను ఎన్నుకున్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో కలిసి నల్ల చెరువు వినాయక నిమజ్జన కొలను సందర్శించారు. ఈ సందర్భంగా ఉప్పల్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్, ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, జిహెచ్ఎంసి ఇఇ హరిలాల్ పలువురు అధికారులతో బేటి అయ్యారు. నల్ల చెరువు వినాయక నిమజ్జనం కొలను వద్ద స్వాగత వేదిక స్థలాన్ని సందర్శించారు. జూడియో వద్ద స్వాగత వేదిక ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి నేతలు మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్, రావుల బాలకృష్ణ గౌడ్, బొంగు రమేష్ గౌడ్, డాక్టర్ శిల్పా రెడ్డి, మర్నేని ఫణిందర్, రెడ్డిగారి దేవేందర్ రెడ్డి, సింగారం కార్తీక్, బోరంపేట మురళి కృష్ణ, తీగ విట్టల్ రావు, నామ శ్రవణ్, దువ్వల రమేష్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## మట్టి గణేష్ విగ్రహాలను పూజిద్దాం పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం : కలెక్టర్ నారాయణరెడ్డి


మట్టితో తయారు చేసిన గణేష్ విగ్రహాలను పంపిణీ చేస్తున్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తదితరులు

**మలక్ పేట, ఆగస్టు 26, ప్రభాతవార్త:**
మట్టితో తయారు చేసిన గణేష్ విగ్రహాలను పూజిద్దామని, పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడుదామని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి పేర్కొన్నారు. మట్టిని దేవునిగా చేద్దాం, భక్తిని పూజగా అర్పిద్దామని, పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను వినియోగించాలని ఆయన కోరారు. మంగళవారం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల భవనములోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పర్యావరణాన్ని పరిరక్షించడానికి మట్టి గణపతులనే పూజిద్దాం అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ని నిర్మూలించే దిశగా మట్టిచే చేయబడ్డ గణనాథులను ఏర్పాటు చేసుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ వినాయక చవితికి జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజకు వినియోగించుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లాలోని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మట్టితో తయారు చేసిన వినాయకులను వాడాలని అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను సమన్వయంతో భక్తి శ్రద్దలతో నిర్వహించుకోవాలని అన్నారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వలన పర్యావరణం కలుషితం అవుతున్నదని, కాలుష్య నివారణకు, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మట్టి వినాయకులను వినియోగించాలని అన్నారు. మట్టి వినాయకులను పూజించడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈ వెంకట నర్సయ్య, ఏ ఇ ఎస్. ఆర్. మహేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థ అంగన్‌వాడి భవనానికి మరమ్మతులు చేస్తారా? చేయమంటారా?: జగన్‌రెడ్డి


అద్దె భవనంలోకి మార్చిన సుల్తాన్‌పూర్ అంగన్‌వాడి కేంద్రం వద్ద గ్రామస్తులతో మాజీ సర్పంచ్ బొర్ర జగన్‌రెడ్డి

**సరూర్‌నగర్, ఆగస్టు 26 ప్రభాతవార్త:**
బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 13 డివిజన్ పరిధిలోని సుల్తాన్‌పూర్‌లో అటు కార్పొరేషన్ అధికారులు గానీ అటు ఐసిడిఎస్ అధికారులు గానీ పట్టించుకోకపోవడం వల్ల శిథిలావస్థకు చేరి చిన్నారులలతో పాటు ఇక్కడికి వచ్చే గర్భిణీలకు ప్రమాదరకంగా మారిన అంగన్‌వాడి కేంద్రం మరమ్మతులపై స్థానిక పూర్వ వెంకటాపూర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బొర్ర జగన్‌రెడ్డి స్పందించారు. వర్షాలకు గోడలు నాని పెచ్చులూడిన భవనానికి చేతనైతే కార్పొరేషన్ వారు మరమ్మతులు చేయడమో లేక ఐసిడిఎస్ వారు కొత్త భవనమో నిర్మించడం చేయాలనీ లేని పక్షంలో తనకు అనుమతినిస్తే తానే స్వంత డబ్బులతో తన స్వగ్రామం సుల్తాన్‌పూర్‌లోని అంగన్‌వాడి కేంద్రానికి పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయించి సౌకర్యాలు కల్పిస్తానని ఆయన స్పష్టం చేశారు. గతంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కోసం నిర్మించిన ఈ భవనంలో విద్యార్థుల సంఖ్య తగినంత లేకపోవడం వల్ల 12 సంవత్సరాల క్రితమే దీనిని అంగన్‌వాడి కేంద్రంగా మార్చారని ఆయన వివరించారు. అయితే సుమారు ఎనిమిది సంవత్సరాల క్రితం భవనానికి మరమ్మతు పనుల్లో భాగంగా తన స్వంత డబ్బులతో స్లాబ్‌కు ఫ్లోరింగ్ చేయించానని ఆయన వెల్లడించారు. ఆ తర్వాత కొన్నేళ్ళకు భవనం శిథిలావస్థకు చేరడంతో అప్పటి స్థానిక కార్పొరేటర్‌కు ఎన్నో సార్లు దృష్టికి తీసుకెళ్ళినా పట్టించుకోలేదని ఆయన తెలిపారు. ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవం రోజు స్థానిక అంగన్‌వాడి కేంద్రం టీచర్ భవనం విషయమై తమ దృష్టికి తేవడంతో స్పందించిన తాను అధికారులు చర్యలు తీసుకోవడంలో ఆలస్యం అయితే తన స్వంత డబ్బులతో పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయించడంతో పాటు రంగులు వేయించి నీటి సమస్యను తీరుస్తానని గ్రామస్తులు సమక్షంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నానని జగన్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం అంగన్‌వాడి కేంద్రాన్ని అధికారుల అనుమతితో స్థానికంగా ఓ ప్రైవేటు ఇంట్లోకి మార్చడం జరిగిందనీ దానికి సంబంధించిన నెలకు రూ.4 వేల అద్దెను తానే చెల్లించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు.

**సిడిపిఓ లేఖ కార్పొరేషన్‌లో అందజేత**
సుల్తాన్‌పూర్ అంగన్‌వాడి కేంద్రం మరమ్మతుల విషయమై హయత్‌నగర్ ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సిడిపిఓ బడంగ్‌పేట్ కార్పొరేషన్ కమీషనర్ పేరిట ఇచ్చిన లేఖను మంగళవారం స్థానిక అంగన్‌వాడి టీచర్ తిరుమల వెంకటేశ్‌తో కలిసి జగన్‌రెడ్డి అందజేశారు. దాదాపు 11 సంవత్సరాల నుండి నడుస్తున్న అంగన్‌వాడి కేంద్ర భవనం వర్షాల వల్ల లీకేజీలు అయ్యి శిథిలమైందనీ అంతే కాకుండా కేంద్రంలో తాగు నీరు, విద్యుత్, టాయిలెట్లు లేవనీ ఈ నేపథ్యంలో అంగన్‌వాడిని ప్రస్తుతం అద్దె భవనంలోకి మార్చడం జరిగిందని లేఖలో వివరించారు. ఈ మేరకు త్వరగా భవనానికి మరమ్మతులు చేయించి అంగన్‌వాడి కేంద్రాన్ని అందుబాటులోకి తేవాలని సిడిపిఓ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ సరస్వతిని కోరారు.

## డ్రైనేజీ ట్రంక్ లైన్ పనులను వెంటనే పూర్తి చేయించండి: మధుయాష్కి గౌడ్


జలమండలి ఎండీకి వినతి పత్రం అందుస్తున్న మధు యాష్కీ

**హయత్ నగర్, ఆగస్టు 26 ప్రభాతవార్త:**
మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలో వీరన్న గుట్ట వద్ద నిలిచిపోయిన డ్రైనేజీ ట్రంక్ లైన్ పనులను వెంటనే పూర్తి చేయించాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ జలమండలి ఎండీ అశోక్ రెడ్డిని కోరారు. మంగళ వారం ఖైరతాబాద్ లోని జలమండలి కార్యాలయంలో ఆయన ఎండీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వీరన్న గుట్ట సమీపంలోని స్వాతి రెసిడెన్సి వద్ద డ్రైనేజీ ట్రంక్ లైన్ పనులు నిలిచి పోయాయని పేర్కొన్నారు. రెండు నెలలుగా కాంట్రాక్టర్ పనులను చేయడం లేదన్నారు. సదరు ట్రంక్ లైన్ ద్వారానే 20 కాలనీలకు డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు కానుందన్నారు. రెండేళ్లుగా పనులు ఆలస్యం అవుతుండడంతో ఆయా కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. మురుగునీరు రోడ్లపై పారుతుండడంతో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. వెంటనే చొరవ చూపి ట్రంక్ లైన్ పనులను పూర్తి చేయించాలని ఎండికి సూచించారు. స్పందించిన ఎండి వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు చేపడతామన్నారు. జిఎం మహేందర్ తో మాట్లాడి పనులు ప్రారంభించేలా చూడాలని ఆదేశించారు.

## కాలుష్య నివారణకు మట్టి గణపతులను పూజిదాం : రాంబాబు


మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న పొగుల రాంబాబు.

**వనస్థలిపురం. ఆగస్టు. 26.ప్రభాతవార్త**
ప్లాస్టిక్ రహిత సమాజం, పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పొగుల రాంబాబు సూచించారు. బి.యన్. రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ నార్త్ కాలనీ రోడ్. 12 .పార్కులో వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీవాసుల ,పారిశుద్ధ్య కార్మికుల కు, జలమండలి, విద్యుత్ శాఖ సిబ్బందికి పర్యావరణ పరిరక్షణకు కోసం జ్యూట్ బ్యాగ్, మట్టి వినాయక ప్రతిమ, వినాయక వ్రత సంకల్పం పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు పొగుల రాంబాబు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలని, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. సుమారు 200 మందికి పంపిణీచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రాజేందర్ రెడ్డి, నాగరాజ, శ్రీనివాస్, మూర్తి, వేణుగోపాల్, కృష్ణ, రామనాథ్ రెడ్డి, చక్రధర్, కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నేతల అక్రమ అరెస్టులను ఖండిస్తూ నిరసన




**తుర్కయంజాల్ ఆగస్టు 26,ప్రభాతవార్త**
సీలింగ్ పట్టా రైతులకు ప్రభుత్వం వెంటనే పాస్ బుక్ లను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అబ్దుల్లాపూర్ మెట్ మండలం అనాజ్ పూర్ గ్రామంలోని రైతులతో కలిసి సీలింగ్ భూములను పరిశీలించేందుకు ర్యాలీగా వెళ్తున్న సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తో పాటు జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య ,ఏర్పుల నర్సింహ అలాగే పార్టీ జిల్లా నాయకులు స్థానిక రైతులు ప్రజలను పోలీసులు అప్రజాస్వామికంగా అరెస్టులు చేయడాన్ని ఖండిస్తూ మంగళవారం తుర్కయాంజాల్ మున్సిపల్ కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, తుర్కయాంజాల్ మున్సిపల్ కార్యదర్శి డి.కిషన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య పాలన కొనసాగిస్తామని అధికారంలోకి వొచ్చి ఇప్పుడు నియంతృత్వంగా వ్యవహరించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. పార్టీ నాయకులను రైతులకు అరెస్టులు చేయడం అప్రజాస్వామికం అని అన్నారు వెంటనే రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బడుగు శంకరయ్య అరెడ్ల మాధవరెడ్డి ఐతరాజ్ కృష్ణ పగిల్ల మధు ప్రశాంత్ చిట్టిబాబు కృష్ణ సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పద్మభూషణ్ డాక్టర్ నారాయణ సుబ్బారావు వర్ధంతి


డాక్టర్ నారాయణ సుబ్బారావు చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న మిద్దెల జితేందర్

సైదాబాద్, ఆగస్టు 26 ప్రభాతవార్త: అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మభూషణ్ డాక్టర్ నారాయణ సుబ్బారావు వర్ధంతిని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దివంగత నారాయణ సుబ్బారావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జితేందర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట సమయంలో ఏర్పాటైన హిందుస్థాని సేవాదళ్‌ను 1923లో అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్‌గా మార్పు చేస్తూ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



వనస్థలిపురం డివిజన్ పరిధిలోని శక్తినగర్‌లోగల వాసవి విల్లాస్ లో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి.

## వాడవాడలా మట్టి వినాయకుడి విగ్రహాల పంపిణీ


మట్టి వినాయకుడి విగ్రహాలు పంపిణీ చేస్తున్న యాకుత్‌పుర బిఆర్ఎస్ ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ స్వప్న సుందర్‌రెడ్డి

**సైదాబాద్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** వినాయక చవితి సందర్భంగా ఐఎస్ సదన్ డివిజన్‌లో కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ స్వప్న సుందర్‌రెడ్డి, యాకుత్‌పుర బిఆర్ఎస్ ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డి, సైదాబాద్ డివిజన్‌లో కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి, లింగోజిగూడ డివిజన్‌లో కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డిలు మట్టితో చేసిన వినాయకుడి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి వినాయకుడి విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలన్నారు.

## మట్టి విగ్రహాలనే పూజించాలి


డిసి సుజాతకు మట్టి విగ్రహం అందజేస్తున్న విజయరంగ

**ఎల్.బి.నగర్, ఆగస్టు 26 ప్రభాతవార్త:**
పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలనే పూజించాలని సరూర్‌నగర్ ఉప కమిషనర్ సుజాత, లైన్స్‌క్లబ్ హెల్త్‌క్యాంప్ చైర్మన్ డాక్టర్ బి.విజయరంగా విజ్ఞప్తి చేశారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని జై గణేష్ సమితి ఆధ్వర్యంలో సుజాతకు వారు మట్టి విగ్రహాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతిని కాపాడడంలో భాగంగా మట్టి విగ్రహాలకే గణపతి పూజలు నిర్వహించాలన్నారు. అనుమతి తీసుకున్న తర్వాత గణపతి మండపాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ చందన, బండ సురేందర్‌రెడ్డి, జంగయ్యయాదవ్, విజయమోహన్‌రెడ్డి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి


సమావేశంలో మాట్లాడుతున్న భాస్కర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** కాలనీలలోని సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్‌లోని కాలనీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మంగళవారం భాస్కర్ రెడ్డి నివాసంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వెంటనే క్షేత్ర స్థాయిలో సమస్యను పరిశీలించి పరిష్కార దిశగా తగిన చర్యలు తీసుకోవాలంటూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పున్న గణేష్‌నేత, ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం చైర్మన్ తలాటి రమేష్‌నేత, బొడ్డుపల్లి మహేందర్, భరద్వాజ్, రామారావు, సాయి, శ్యాంసుందర్, పెద్దపూర సైదులు, దుర్గాప్రసాద్, శ్రీనివాస్, విజయలక్ష్మి, సుజాతరెడ్డి, జగిని ఉమా తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్లకు గొడుగులు పంపిణీ : రాగిడి లక్ష్మారెడ్డి


ఆశా వర్కర్లను గొడుగులు అందజేస్తున్న బిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జీ రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, ఆగస్టు 25 ప్రభాతవార్త :** ఆశా వర్కర్లకు మధురా చారిటుబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తగు చేయూత అందిస్తున్నామని ట్రస్ట్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లకు గొడుగులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రజలలతో తిరుగుతూ మహిళలకు సేవలు అందిస్తున్న ఆశా వర్కర్ల సేవలు అభినందనీయమన్నారు. ఆశా వర్కర్లకు తగు చేయూత అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తూ రంగారెడ్డి జిల్లాకు బదిలీ అయిన బోగ ప్రకాష్ గారి వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ శౌషిల్యా రాణి, డాక్టర్ కౌశిక్ (ప్రోగ్రామ్ ఆఫీసర్), డాక్టర్ శోభన, హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు గోంగడయ్య, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సున్నం చెరువులో బాలుడి మృతి బాధాకరం: కెఎల్‌ఆర్


కెఎల్‌ఆర్‌కు వినతి పత్రం ఇస్తున్న బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి

**సరూర్‌నగర్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** బాలాపూర్ మండలం నాదర్‌గుల్‌లోని సున్నం చెరువులో ప్రమాదశాత్తు ఓ బాలుడు మృతి చెందిన సంఘటన చాలా బాధాకరమనీ ఈ నేపథ్యంలో ఈ చెరువుతో పాటు బడంగ్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని చెరువుల వద్ద రక్షణ చర్యలు, ఫెన్సింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కమీషనర్ సరస్వతికి సూచించారు. మంగళవారం గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి పలువురితో కలిసి కెఎల్‌ఆర్ వద్దకు వెళ్ళి ప్రమాదకరంగా మారిన చెరువుల విషయమై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు స్పందించిన కెఎల్‌ఆర్ అప్పటికప్పుడు కమీషనర్ సరస్వతితో ఫోన్‌లో మాట్లాడి చెరువుల వద్ద భద్రతా చర్యలు తీసుకోవాలనీ ఇందులో భాగంగా ప్రమాదాలు జరగకుండా చెరువుల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు అశోక్, పుట్టగళ్ళ భాస్కర్, కుమార్ యాదవ్‌లతో పాటు ఎర్ర జైహింద్ పాల్గొన్నారు.